# కేసీఆర్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు



చల్లగరిగెలో గండ్రకు, ఎమ్మెల్సీ సిరికొండకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు, ప్రజలు

- బీఆర్‌ఎస్‌తో మరింత అభివృద్ధి
- కాంగ్రెస్ గ్యారెంటీలు నమ్మి మోసపోవొద్దు
- స్వార్థ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- చిట్యాల మండలంలో ప్రచారం
- హాజరైన మధుసూదనాచారి, సారయ్య

చిట్యాల, నవంబర్ 18 : సీఎం కేసీఆర్ హయాంలోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ముచినిపర్తి, చల్లగరిగె, జూకల్, తిరుమలాపూర్, రామచంద్రాపూర్, జడల్‌పేట గ్రామాల్లో ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, బస్వరాజు సారయ్యతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రజలు, బీఆర్‌ఎస్ నాయకులు, శ్రేణులు, మహిళలు పూలవర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. అనంతరం వాడ వాడలా తిరుగుతూ అభివృద్ధికే పట్టం కట్టాలని, కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేశారన్నారు. మండలంలో ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. భూపాలపల్లి జిల్లా ఏర్పాటుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే జరిగిందన్నారు. నాడు కరెంట్ కోసం రైతులు రోడ్డెక్కితే ప్రస్తుతం 24 గంటల విద్యుత్‌తో సంతోషంగా ఉన్నారన్నారు. ఇక్కడ ఓ నేత రంగులు మారుస్తూ నిరాధార ఆరోపణలు తమపై చేస్తున్నాడని, స్వార్థపూరిత నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. భూపాలపల్లి గడ్డపైన గులాబీ జెండా ఎగురవేయాలని, మరోసారి తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర బడ్జెట్‌ను మించిన పథకాలను అమలు చేస్తామంటూ హామీలిస్తున్న కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవొద్దని ప్రజలకు సూచించారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులకు ప్రజలు గుర్తొచ్చారా? అని ప్రశ్నించారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని, కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## కరెంట్ అంటేనే కేసీఆర్

**- ఎమ్మెల్సీలు సిరికొండ, సారయ్య**

కరెంట్ అంటేనే కేసీఆర్ అని, దేశంలో రైతాంగానికి 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, బస్వరాజు సారయ్య అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు, కాలువలు, చెరువులు, చెక్ డ్యామ్‌లు, ఆనకట్టలు, చిన్న, పెద్ద లిఫ్ట్ స్కీమ్‌లను కేసీఆర్ ఒకే గొడుకు కిందకు తెచ్చారని, ఈ విప్లవాత్మక నిర్ణయంతో సాగునీటి రంగ ముఖచిత్రం పూర్తిగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ప్రతి చట్టం ప్రజలకు చుట్టం లాంటిదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని, నేడు విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్నాయన్నారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రజల ముఖాలు తెల్లబడుతున్నాయని, ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీలు వచ్చి తెలంగాణను నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఇది మరింత కొనసాగాలంటే కేసీఆర్ ప్రభుత్వానికే మద్దతు తెలుపాలని, కారు గుర్తుకు ఓటు వేసి రమణారెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోదా వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ రవీందర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచులు నందికొండ కవితాపాపిరెడ్డి, కర్రె మంజులాఅశోక్‌రెడ్డి, పుట్టపాక మహేందర్, హజ్రాబేగం, నాయకులు ఏరుకొండ రాజేందర్, చింతల రమేశ్, పుల్లూరి సతీశ్, రబ్బాని, నాగరాజు, మల్లక్క, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న గండ్ర జ్యోతి

## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏ పని చేయరు

- అభివృద్ధి చేసిన రమణారెడ్డిని ఆదరించాలి
- వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి
- ఏడు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

శాయంపేట, నవంబర్ 18 : కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏ పని చేయరు.. పొరపాటున అధికారంలోకి వస్తే ఏడాదికి ఐదుగురు సీఎంలు మారుతరు.. విజ్ఞులైన ఓటర్లు ఆలోచించి అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలపించాలని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని సాదన్‌పల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్‌పల్లి, నేరేడుపల్లి, అప్పయ్యపల్లి, ప్రగతిసింగారం గ్రామాల్లో ఆమె శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని బొట్టు పెడుతూ ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై అబద్ధాలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నేత పబ్బం గడుపుకుంటున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్‌కు అధికారమిస్తే కర్ఫ్యూలు, మత కల్లోలాలు మళ్లీ మొదలవుతాయన్నారు. బీజేపీ అసలే వద్దని, మోదీ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి మోసం చేశారన్నారు. భూపాలపల్లికి మెడికల్ కాలేజీ, ఔటర్ రింగ్‌రోడ్డు, బస్ డిపో తీసుకోచ్చామన్నారు. జీఎంఆర్ ట్రస్టుతో ఉచిత శిక్షణ ఇచ్చామని, ఆస్పత్రిలో భోజనాలు పెడుతున్నామన్నారు. మధుసూదనాచారి, రమణారెడ్డి వర్గాలు ఒక్కటయ్యాయని, మూడో వాడు గెలిచే అవకాశం లేదని గండ్ర జ్యోతి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, మారెపల్లి నందం, వనమ్మావీరస్వామి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, అజ్మీరా ఉమారఘుసింగ్, మేకల శ్రీనివాస్, మనోహర్‌రెడ్డి, వంగాల నారాయణరెడ్డి, దైనంపెల్లి సుమన్, గౌస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణకాలనీ : రెడ్డికాలనీలో ప్రచారం చేస్తున్న శ్రేణులు



గణపురం : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ప్రచారం



రేగొండ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# వాడవాడలా బీఆర్‌ఎస్ ప్రచారం

- గండ్ర గెలుపే ధ్యేయంగా సాగుతున్న శ్రేణులు
- మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థన

కృష్ణకాలనీ, నవంబర్ 18 : బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం భూపాలపల్లి మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. శనివారం 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, 12వ వార్డులో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8, 27 వార్డుల్లోని జవహర్‌నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూ కాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీ శ్ రెడ్డి, కౌన్సిలర్ నూనె రాజు ప్రచారం చేశారు. అలాగే 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 3వ వార్డు సీఆర్ నగర్, 11వ వార్డు వేశాలపల్లి, 14వ వార్డు జంగేడు, 18వ వార్డులో గాంధీనగర్, 21వ వార్డు హనుమాన్‌నగర్, 23, 24, 25 వార్డుల్లోని కారల్‌మార్క్స్‌కాలనీ, 26వ వార్డు టీ-2 క్వార్టర్స్, 30వ వార్డు రెడ్డికాలనీలో స్థానిక కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, పిల్లలమర్రి శారదా నారాయణ, బానోత్ రజితాజుమ్మూలాల్, దార పూలమ్మ, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, జక్కం రవి కుమార్, మేకల రజితామల్లేశ్, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, పానుగంటి హారికాశ్రీనివాస్, మాడ కమలా లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. 4వ వార్డు రాజీవ్‌నగర్‌కాలనీలో ఇన్‌చార్జి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, 5,6 వార్డుల్లోని యాదవకాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, 7వ వార్డు సీ-2 క్వార్టర్స్‌లో ఇన్‌చార్జి రత్నం సమ్మిరెడ్డి, 13వ వార్డు కాశీంపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 15, 28 వార్డుల్లోని కాకతీయకాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీచారి, 19వ వార్డులో ఇన్‌చార్జి గుమ్మడి భాగ్యలక్ష్మి, 20వ వార్డు శాంతినగర్‌లో వార్డు అధ్యక్షుడు రడపాక రమేశ్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాడ హరీశ్‌రెడ్డి, దొంగల ఐలయ్య, ఇర్ఫాన్, కమల, సింగనవేణి చిరంజీవి యాదవ్, కవ్వంపెల్లి శేఖర్, గండి శ్రీనివాస్, మోకిడి అశోక్, మల్లారెడ్డి, దేవేందర్, పెసరు నాగరాజు, శ్యామ్, మధూకర్‌రెడ్డి, మామిడి కుమార్, మేనం రాజేందర్, చిత్రంజన్, రాజేందర్, రంజిత్, రామన్న, అశోక్, శ్రీకాంత్ పటేల్, పోలవేని మహేందర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

**గణపురంలో..**

గణపురం : బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పాలుసాని లక్ష్మీ నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి, నడిపెల్లి మధుసూదన్‌రావు, నారగాని దేవేందర్ గౌడ్, రాంచంద్రు, సుధాకర్, మోటపోతుల శివశంకర్ గౌడ్, చెన్నూరి రమాదేవీ మధూకర్, రజియా, అల్లూరి శ్రీనివాస్, జెట్టి కనకరాజు, శ్రీనివాసరావు, రవీందర్, పొన్నం రమేశ్, పవన్, ప్రమీల, శంకర్, సతీశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**రేగొండలో..**

రేగొండ : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లో ఆ పార్టీ మండలాధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోశ్, టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నియోజకవర్గంలో గండ్ర చేసిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించారు. ప్రచారంలో మోడెం ఉమేశ్ గౌడ్, నడిపెల్లి విజ్జన్‌రావు, సామాల పాపిరెడ్డి, మైస సుమలత, భిక్షపతి, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కొల్గూరి భిక్షపతి, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి, కోలెపాక భిక్షపతి, గోగుల అశోక్‌రెడ్డి, దాసరి నారాయణరెడ్డి, నడిపెల్లి శ్రీనివాసరావు, కుసుంబ రంజిత్, పబ్బ శ్రీనివాస్,గంపల లింగయ్య, పత్తి బుచ్చిరెడ్డి, కిషన్, మడగాని తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేటలో..**



శాయంపేట : ప్రచారం చేస్తున్న ప్రియాంకరెడ్డి

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాకలో బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ కూతురు ప్రియాంకరెడ్డి, కోడలు వైశాలిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ, మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. గండ్రను మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, గంగుల మనోహర్‌రెడ్డి, రవీందర్, అమ్మ అశోక్, తిరుపతి, బుర్ర విజయ్, గణేశ్, పృ థ్వీ తదితరులు పాల్గొన్నారు.

**గండ్ర గెలుపులో యువత పాత్ర కీలకం**

శాయంపేట : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపులో యువత పాత్ర కీలకమని పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. గ్రామంలోని యువతతో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా గండ్ర ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ప్రజలను రెచ్చగొట్టడం, విద్వేషాలు పెంచడమే పనిగా పెట్టుకున్నాయన్నారు. వారి ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టి, గండ్ర చేసిన అభివృద్ధిని ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో ప్రవీణ్, కిరణ్, రాజ్ కుమార్, ప్రశాంత్, అఖిల్, రాజేష్, సురేశ్, వికాస్, అరుణ్ పాల్గొన్నారు.